TELUGU NEWS INTERNATIONAL
అంతర్జాతీయ తెలుగు వార్తా వేదిక
WWW.TNILIVE.COM

# డల్లాస్ ప్రవాసుల "ధిరుక్ ధిరుక్ తిల్లాన"



'ధిరుక్ ధిరుక్ తిల్లాన' మ్యూజిక్ ఆల్బమ్ విడుదల వేడుకని డల్లాస్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ అమెరికన్ ఫ్రెండ్ షిప్ కౌన్సిల్ అధ్యక్షులు డా. ప్రసాద్ తోటకూర ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. భారతీయ సంగీతాన్ని ఎంతగానో అభిమానించే రాజశేఖర్ సూరిబోట్ల ఈ ఆల్బమ్ కు మ్యూజిక్ డైరెక్టర్ గా వ్యవహరించారు. మొత్తం ఆరుపాటలున్న ఈ ఆల్బమ్ లో ఒక్కో పాటకు విభిన్నశైలిలో బాణీలను సమకూర్చారు. ఈ ఆల్బమ్ కు లక్ష్మీనాగ్ సూరిబొట్ల, చంద్రబోస్, డా.వడ్డేపల్లి క్రిష్ణ, శ్రీనివాస మౌళీలు పాటలు రాయగా, సంతోష్ కమ్మంకర్, రమ్య బెహర, సుమంగళి, ప్రణవి ఆచార్య, సాయి శివాణిలు తమ గాత్రాన్ని అందించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ పద్మా కమ్మంకర్ వ్యవహరించారు. ఈ ఆల్బమ్ రూపొందించడంలో నవీన్, రాజ్ శేఖర్, రాజా, కళ్యాణ్, కిరణ్, సిరిల్ లు వివిధ విభాగాల్లో పని చేశారు. ఈ సందర్భంగా ఆల్బమ్ ను ఆవిష్కరించిన ప్రసాద్ తోటకూర సంగీత అభిమానుల కోసం రాజశేఖర్ సూరిబోట్ల చేస్తున్న కృషిని కొనియాడారు. అంతేకాకుండా లోకల్ టాలెంట్ ను గుర్తించి వారికి అవకాశాలు ఇస్తున్నందుకు సూరి బోట్లను అభినందించారు. అనంతరం సూరిబోట్ల మాట్లాడుతూ.. ఈ ఆల్బమ్ ను తయారు చేయడానికి సహకరించివారందరికి కృతజ్ఞతలు తెలిపారు. డా. నరసింహారెడ్డి ఉరిమిడి, సుబ్రమణ్యం జొన్నలగడ్డ, శారద సింగిరెడ్డి, శ్రీనివాస్ ప్రబల, నాగలక్ష్మీ సంతానగోపాలన్, లక్ష్మీ నాగ్ సూరిబోట్లలు ఆల్బమ్ లోని ఒక్కో పాటను విడుదల చేశారు. కాగా, ఆర్పీ పట్నాయక్, సురేష్ మాధవపెద్ది, చంద్రబోస్, వడ్డెపల్లి క్రిష్ణ, శ్రీనివాస్ మౌళి, శ్రీ కృష్ణలు వీడియో ద్వారా ధిరుక్ ధిరుక్ తిల్లాన టీంకు శుభాకాంక్షలు తెలిపారు.